చురుగ్గా రాణి మల్లమ్మ దేవి పార్క్ అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలోని రాణి మల్లమ్మ దేవి పార్కు వద్ద అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు సూచనలతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్య వేక్షణ చేపట్టారు. శనివారం మున్సిపల్ ఇంజ నీరింగ్ విభాగ అధికారులు ఏ.ఇ. కోటేశ్వరరావు, సతీష్ కుమార్‌లు పనుల నాణ్యతను పరిశీలించారు. పార్కు బయట ఐలవ్ బొబ్బిలి ముందు భాగంలో కాంక్రీట్ పనులు పూర్తి చేయ బడుతున్నారు. పార్కును ఆధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు సోమవారం నాటికి పూర్తవు తాయని వారు అంచనా వేస్తున్నారు.

నేటి నుంచి అఖిలభారత డ్వాక్రా బజార్

- 244 స్టాల్స్‌లో ప్రముఖ ఉత్పత్తుల ప్రదర్శన
- సరస్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం : దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ స్వయం సహాయక సంఘాలు తాము రూపొందించే పేరెన్నికగన్న ఉత్పత్తుల ప్రదర్శనకు అఖిల భారత డ్వాక్రా బజార్ (సరస్) గొప్ప వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి, తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించే ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. ఆదివారం నుంచి మనందరికీ అందుబాటులో, విజయనగరం పట్టణంలో ప్రారంభం కానున్న ఈ ప్రదర్శనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి తమ చాంబర్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, దసరా వేడుకలు, విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక మాన్సాస్ గ్రౌండ్లో ఈ నెల 28 నుంచి అక్టోబరు 8వరకు అఖిల భారత డ్వాక్రా బజార్ నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం 244 స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్టాల్స్‌లో దేశంలో పేరుపొందిన డ్వాక్రా మహిళా సంఘాలు తయారు చేస్తున్న దేశీయంగా, అంతర్జాతీయంగా పేరుపొందిన హస్తకళలు, కలంకారీ, చేనేత ఉత్పత్తులు, వెదురు ఉత్పత్తులు, ఆర్టిఫిషియల్ నగలు, డ్రైఫ్రూట్స్, వివిధ రకాల తినుబండారాలు, పచ్చళ్లు, జ్యూట్‌బోర్డు ఉత్పత్తులు, నాబార్డ్, తెలంగాణా రాష్ట్ర ఉత్పత్తులైన పోచంపల్లి, గద్వాల్ వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఉంచి విక్రయిస్తారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి 26 జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంతో పాటుగా నాబార్డ్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, స్త్రీనిధి, సిజిజిబి, ఎపిజివిబి, మెప్మా, ఆర్‌వైఎస్ఎస్, యుఐఐసి, ఎస్‌బిఐ, డిసిసిబి, కెనరా బ్యాంకు, పిఎన్‌బి, బిఓబి, బిఓఐ, మాన్సాస్ వారి ఆర్థిక సహాయంతో ఈ సరస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సెర్ప్, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సరస్‌కు నగరపాలక సంస్థ, పోలీస్, వైద్యారోగ్యశాఖ, విపత్తుల నివారణాశాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. సరస్‌లో భాగంగా ఈ నె 29 నుంచి అక్టోబరు 7 వరకు ప్రతిరోజూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా గత ఏడాదిలాగే ఇదే ప్రదేశం వద్ద పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎగ్జిబిషన్ ను ఉచితంగా సందర్శించవచ్చునని, వివిధ రకాల ఆహార పదార్థాలతో ఫుడ్ కోర్టును కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెరువులో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలం దిబ్బ గుడి వలస గ్రామానికి చెందిన మడి అచ్చుతరావు, కుమారుడైన మడి సాయి సతీష్ (24) డిప్లొమా వరకు చదివి, భవానీ మాల వేసి ఉన్నట్లు, శనివారం వారి గ్రామంలో పెంట రవిగారింట్లో భోజనాలు నిమిత్తం వెళ్లేముందు, వారి గ్రామంలో ఉన్న ఎర్రకోనేరు దగ్గరకు స్నానానికి వెళ్లి, ప్రమాదవశాత్తు కాలుజారి ఆ కోనేరులో జారి పడిపోగా, ఫిర్యాది యొక్క కుమారుడు రక్షించమని కేకలు వేయగా, దగ్గరలో ఉన్నవారు రక్షించి, కొనఊపిరితో ఉన్న కుమారుడ్ని ఆటోలో గవర్నమెంట్ హాస్పిటల్కు తరలించినారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పరిశీలించి ఫిర్యాది ఒక కుమారుడు మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాద సంఘటనపై పట్టణ సిఐసతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్‌ఐ కొండలరావు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

సీఎం సభకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - దత్తిరాజేరు : అక్టోబర్ 1వ తేదీన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దత్తి గ్రామానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా జేసీ సేతు మాధవన్ దత్తి గ్రామంలో శనివారం స్థల పరిశీలన, చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న ప్రైవేట్ స్థలంలో హెలి ప్యాడ్ దిగెందుకు అణువుగా ఉన్నట్లు గుర్తుంచారు కాలనీలో పింఛన్లు పంపిణీకి బాగుంటుందని మండల స్థాయి అధికారులు ఆయనకు సూచించారు. బొబ్బిలి ఆర్‌డిఓ మోహన్‌రావు, తహసీల్దార్ విజయభాస్కర్, ఎస్ ఐ జయంతి, పలుశాఖల అధికారులు ఉన్నారు.

నిర్దేశించిన పనులన్నీ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : పైడితల్లమ్మ జాతర నేపథ్యంలో నిర్దేశించిన పనులన్నీ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శనివారం పలు ప్రాంతాలలో సిబ్బం దితో కలిసి ఆయన క్షేత్ర పర్యటనలు చేశారు. రామారాయుడు రోడ్డు ప్రాంతంలో పర్యటించి పెద్ద చెరువు చుట్టూ చేపడుతున్న సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. ప్రధాన జంక్షన్ల వద్ద చేపట్టబోయే విద్యుదీకరణ, ఇతర అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. డివైడర్లకు రంగులు అద్దే కార్యక్రమం ఎంతవరకు వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. పాక్షిక మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. పారిశుధ్యపరంగా ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని పారిశుధ్య పర్యవేక్షకులకు ఆదేశించారు. నీరు నిల్వలు లేకుండా గోతులను పూడ్చివేయాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాలలో కూడా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం అన్న క్యాంటీన్ పరిశీలించి అక్కడ పరిస్థితులను గమనించారు. ఈ పర్యటనలో ఈఈ ప్రసాదు, డీఈలు శ్రీనివాసరావు, రత్నాకర్, ఏఈలు సుధాకర్, సూరి నాయుడు, పారిశుధ్య పర్యవేక్షకులు సాలెం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కోర్టు భవనాలకు నిధులు మంజూరు చేయాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - వేపాడ/శృంగవరపుకోట : శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజల ఇబ్బందుల దృశ్యా శృంగవరపుకోట, కొత్తవలస ప్రభుత్వ కోర్ట్ భవనాలకు నిధులు కేటాయించి త్వరితగతిన కోర్టు భవనాలను పూర్తిచేయాలని అసెంబ్లీలో శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి శాసనసభ స్పీకరు రఘురామకృష్ణంరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగుతున్న శీతాకాల శాసనసభా సమావేశాలలో భాగంగా శుక్రవారం శృంవరపుకోట నియోజకవర్గంలో గల కొత్తవలస, ఎస్.కోట ప్రభుత్వ కోర్ట్ భవనాలు 30 సంవత్సరాల క్రితం నిర్మించినవని ప్రస్తుతం రెండు కోర్టు భవనాలు శిథిలావస్థలో ఉన్నందున ఎస్.కోట, కొత్తవలస కోర్టులు ప్రైవేట్ భవనంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువలన కోర్టులకు వచ్చే ప్రజలు పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తీసుకువెళ్లారు.అలాగే ఈ సమస్యను గౌరవ మంత్రివర్యులకీ తమ ద్వారా తెలియజేయమని రెండు ప్రభుత్వ కోర్ట్ భవనాల వల్ల ప్రజల పడుతున్న ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన నిధులు కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వం దృష్టిలో పెట్టడమైనదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ కోర్టు భవనాల సమస్యలను అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించడంపై న్యాయవాదులు, నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కోళ్ళ కృతజ్ఞతలు తెలియజేశారు.

గొల్లలములగాంలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి మండలం గొల్లల మునగాం గ్రామంలో శనివారం నాడు స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా వైద్యని శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు 142మందికి వైద్య పరీక్షలు అనంతరం, మందులు పంపిణీ చేసి వ్యక్తిగత,ఆరోగ్య పట్ల అవగాహన పరిచారు. కౌమరదశ పిల్లలకు హెచ్.బి టెస్టులు చేసి హెల్త్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు. అంగన్వాడి ఆధ్వర్యంలో మహిళలకు పోషకహారం గురించి వ్యాధులు రాకుండా తీసువలసిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పిల్లలకి పౌష్టికాహారం స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు రమణి, విజయ్ భాస్కర్,గ్రామ టీడీపీ నాయకులు గడే సన్యాసప్పలనాయుడు, గంట్యాడ సత్యనారాయణ, అలమండ నరసింహమూర్తి, కలిశెట్టి రామునాయుడు, గడే సీతంనాయుడు, సిరిపురపు సత్యనారాయణ, గడే అప్పలనాయుడు, గొర్లె బోగియ్య,గొర్లె వెంకినాయుడు, వైద్య సిబ్బంది, ఎ.ఎన్.ఎమ్ లు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

ఆర్‌డీఓ దాట్ల కీర్తి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతావరణ పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను చేసుకోవాలని ఆర్.డి.ఓ దాట్ల కీర్తి తెలిపారు. పండగ లో కూడా అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. శనివారం ఆర్.డి.ఓ తన ఛాంబర్ లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి అమ్మవారి ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. గుడి లోపల దేవస్థానం సిబ్బంది ఎక్కువ మంది ఉండడం తో భక్తుల తోపులాట జరుగుతోందని, లోపల తక్కువ మంది సిబ్బంది ఉండేలా చూడాలని దేవస్థానం సిబ్బందికి సూచించారు. వి.ఐ.పి దర్శనాలను ఒక్క నిమిషంలో పూజ పూర్తి చేయాలనీ తెలిపారు. ఉత్సవాలకు డొనేషన్లు ఇచ్చిన వారికి ఎల్.ఈ.డి స్క్రీన్ల పై ఉచితంగా ప్రచారం చేసుకునే అవకాశాన్ని ఇవ్వాలని తెలిపారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ, పారిశుద్ధ్యం కోసం షిఫ్ట్ లలో సిబ్బందిని వేయాలని, బయో టొఇలెట్లను ఏర్పాటు చేసి, అవసరమైన నీటిని కూడా ఏర్పాటు చేయాలన్నారు. పండగలలో తాగు నీటి సమస్య లేకుండా నాణ్యమైన నీటిని సరఫరా చేయాలనీ, ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలని తెలిపారు. సిరిమాను తిరిగే ప్రాంతాల్లో పాత భవనాల యజమానులకు నోటీసు లు జారీ చేసి ఆ భవనాల పై మనుషులు లేకుండా చూడాలని తెలిపారు. బారికాడింగ్ పటిష్టంగా ఉండాలని ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య వాహనాలను 24/7 ఏర్పాటు చేయాలనీ తెలిపారు. డి.జే సౌండ్స్ లేకుండా చూలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా పండగ జరిగేలా అధికారులంతా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి ఆర్. గోవింద రావు, తహసిల్దార్ కూర్మనాద్, డి.సి.హెచ్ ఎస్. పద్మశ్రీరాణి, పోలీస్, దేవస్థానం సిబ్బంది, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పోనుగుటివలసలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటు

విశాలాంధ్ర - రాజాం/సంతకవిటి : సంతకవిటి మండలం పోనుగుటీవలస గ్రామంలోని మెయిన్ రోడ్డు వీధిలో నివసిస్తున్న ప్రజలు, రాజాం రూరల్ సిఐ ఉపేంద్ర రావు ప్రోత్సాహంతో శనివారం స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ ఉపేంద్ర రావు మాట్లాడుతూ "ఒక ఇంట్లో వినాయకుడిని ప్రతిష్ఠించుకున్నట్లే, ఒక వీధికి ఒక సిసి కెమెరా ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతానికి రక్షణ కలుగు తుంది. దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు గణనీయంగా తగ్గుతాయి. ప్రజలే ముందడుగు వేస్తే గ్రామం సురక్షితంగా మారుతుంది" అని తెలిపారు.గ్రామస్తులు సిఐ సూచనలతో స్ఫూర్తి పొంది, స్వంత ఖర్చులతో కెమెరాలను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వీధి పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఔట్సోర్సింగ్ జేఏసీ జిల్లా నేతలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా నూతన ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని శనివారం ఆంధ్రప్రదేశ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా శాఖ అధ్యక్షులు గండిపిల్లి మహేంద్ర బాబు, ప్రధాని కార్యదర్శి పల్లికల శ్రీను ఇతర జేఏసీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఛాంబర్‌లో కలిసి మొక్క దుస్సాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో డివిజన్ కమిటీ నాయకులు ప్రధాన కార్యదర్శి ట్రెజరర్ విజయలక్ష్మి, జి అరుణ. జిల్లా కమిటీ సభ్యులు మీడియా కోఆర్డినేటర్ అశోక్ కుమార్, వి.రామ్ గోపాల్, పాల్గొన్నారు.

వల్లాపురంలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో వల్లాపురం గ్రామం లో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ హెూమియోపతి డాక్టర్ మధు మహిళలకు వైద్య పరీక్షలు చేశారు తదనంతరం ఇరువురు మాట్లాడుతూ ప్రతి మహిళ చక్కని పౌష్టికాహారం తీసుకుంటే కుటుంబం బాగుంటుంది అని వారు సూచించారు ఆహార అలవాట్లు ఆరోగ్య సూత్రాలు పాటిస్తే రోగాలు దరి చేరవనే పేర్కొన్నారు. మహిళలకు ప్రభుత్వాలు చక్కని పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో అంగన్వాడీ సెంటర్స్ ను. ఏర్పాటు చేసాయి గర్భంలో బిడ్డ ఎదుగుదలకు అలాగే శిశువు ఎదుగుదలకు కావలసినటువంటి అన్ని వస్తువులను ప్రభుత్వం మహిళలకు అందిస్తుందని గుర్తు చేశారు శరీర పరంగా పరంగా ఎటువంటి బలహీనతలు ఉన్న సమస్యలు ఉన్న వెంటనే మమ్మల్ని సంప్రదించినట్లయితే సకాలంలో మీకు వైద్య సేవలు అందించుటకు మేము సిద్ధంగా ఉన్నామని మహిళలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు. గ్రామ పెద్దలు మహిళలు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఔ

సర్వేపల్లి విద్యార్థులకు ఎక్సెలెన్స్ అవార్డులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకలులో సర్వేపల్లి విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎక్సెలెన్స్ అండ్ బ్రాండ్ ట్రిగ్గర్ అవార్డులను బహు కరించారు. 6,8 తరగతులు చదువుతున్న బొబ్బిలి లాస్య శ్రీ, బొబ్బిలి హృషీకేశ్ లకు ఈ అవార్డులు దక్కాయి. వందకు పైగా మొక్కలు నాటే కార్యక్రమాల్లో పాల్గొని వేలాది మొక్కలు నాటి నందుకు, యోగాలో చక్కని ప్రతిభ చూపిస్తున్నందుకు ఈ అవార్డులను యిచ్చారు. శుక్రవారంనాడు విశాఖపట్నం దస్పల్లా నివేదిక సభా ప్రాంగణం లో అతిధులు నాగార్జున విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు యస్.ఎ.రహిమాన్, డాక్టర్ హరి ప్రసాద్, మెజీషియన్ కాజా, ప్రముఖ దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ కుమార్, నీరజా భూషణ్ చేతుల మీదుగా ధృవపత్రాలను అందజేసారు. పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్. సన్యాసి రావు, డైరెక్టర్ వి.సుశీల, ప్రిన్సిపాల్ వి.పైడిరాజు, ఉపాధ్యాయులు చిన్నారులను అభినందించారు.

గరివిడి పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు

విశాలాంధ్ర - గరివిడి : గరివిడి పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఎఆర్. దామోదర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్ రికార్డులు, లాకప్ గదులు, సీసీ కెమెరాలు, కేసు డైరీలను పరిశీలించారు. మహిళా రక్షణ యాప్ విని యోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలంటూ సూచించారు. గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాఘవులు, సీఐ జి.శంకర్రావు, ఎస్సై బి. లోకేశ్వరరావు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు

విశాలాంధ్ర - బాడంగి : మండలం కామన్న వలస గ్రామ సమీపమున ఏర్పాటు చేసిన సోమేశ్వర పెట్రోల్ బంక్‌ను శనివారం బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు పెట్రోల్ బంక్ లేకపోవడం వల్ల వాహనదారులు ఎన్నో అవస్థలు పడ్డారని అన్నారు. నేటినుంచి అవస్థలు తొలుగు పోతాయని అన్నారు. వినియోగదారులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకుని వ్యాపారం రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు, ఎస్సై తారకేశ్వర రావు, తాసిల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ ధనం, పాల్తేరు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బొంతు త్రినాథ్ నాయుడు, బొత్స వలస ఎంపిటిసి లక్ష్మి, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర్ రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రవిబాబు, గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరి, లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతమ్మ, మల్లంపేట సర్పంచ్ పద్మావతి భీమవరం సర్పంచ్ చప్పతిరుపతి నాయుడు, సర్పంచ్ రామకృష్ణ తోపాటు పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలంలో సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ చావలి సునీల్ ఆదేశాల మేరకు సమాచారం చట్టం పై అవగాహన సదస్సులు రామవరం, రావివలస, లక్కిడాము గ్రామాలలో నిర్వహించడం జరిగింది. సమాచార చట్టం వల్ల ప్రతి ఒక్కరు వారు కోరిన సమాచారము సంబంధిత శాఖ నుండి ఉచితంగా పొంద వచ్చును, అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో జవాబుదారితనం పెంచడానికి, పారదర్శకత పెరగడానికి అవకాశం ఉంటుందని ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ ఈ యొక్క చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో రావివలస సర్పంచ్ సత్యనారాయణ మండల వ్యవసాయ అధికారి శ్యాం కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది సునీల్ కుమార్, వేణుబాబు, గోపి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాలకృష్ణ దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీ సాక్షిగా సైకో అనడం బాధాకరమంటూ శనివారం మండల కేంద్రం వేపాడలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ దిష్టిబొమ్మను మండల వైసీపీ శ్రేణులు దహనం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గీ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బాలకృష్ణ దిష్టిబొమ్మకు నిప్పు పెట్టి దహనం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతూమాజీముఖ్యమంత్రిని వైయస్ జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు సైకో అనడం చాలా బాధాకరం అటువంటి మతిస్థిమితం లేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఎలా ఎన్నికయ్యారో అర్థం కాలేదన్నారు.రాష్ట్ర ప్రజలు ఈ విషయం గమనిస్తున్నారని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ డౌన్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు,మండల జె సి ఎస్ కన్వీనర్ బాజంకి శ్రీనివాసరావు, అరిగిపాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ ఆతవ సర్పంచ్ గొంప వేమనరాము, కోపరేటివ్ మాజీ చైర్మన్ గండి శ్రీరామమూర్తి, వైసీపీ నాయకులు వంటాకు శ్రీనివాసరావు,నిరుజోగి శ్రీనివాసరావు,బీల సతీష్,దేబార్కి అప్పారావు,కిరణ్, సానాపతి ఈశ్వరరావు, మెలిపాక రమణ రమణ గుమ్మడి రమణ, అనుబంధం విభాగాల అధ్యక్షులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనందపురం పోస్ట్ మాస్టర్ పైడితల్లి మృతి

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో ఆనందపురం గ్రామం చెందిన గరుబిల్లి. పైడితల్లి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. తాను విధి నిర్వహణలో ఉండగా సాయంత్రం ఇంటివద్ద అలసటగా ఉందని విశ్రాంతి తీసుకున్నారు రాత్రి సమయంలో ఒక్కసారిగా మంచం మీద కుప్పకూలి పోయాడు ఆస్పత్రి తీసుకెళ్లాం అని సమయంకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు గత 35 సంవత్సరాల నుంచి అదే గ్రామంలో పోస్ట్ మాస్టర్ గా సేవలు అందిస్తున్నారు. మరో ఐదు సంవత్సరాలు సర్వీస్‌లో ఉన్నారు. ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో ఇంటికి పెద్ద దిక్కు పైడితల్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గ్రామంలో పోస్ట్మాస్టర్ ఇకలేరు. అని.తెలియటంతో గ్రామంలో విషాదఛాయులు అలుముకున్నాయి. పైడితల్లి అందరితో సరదాగా గ్రామంలో కూడా మర్యాదగా ఉండే వారిని అలాంటి వ్యక్తి మృతి చెందడంతో గ్రామంలో శ్లోక సముద్రంలో మునిగారు. పైడితల్లికి భార్య లక్ష్మి కుమారుడు జగదీష్ కుమార్తె సత్యవతి ఉన్నారు ఇద్దరికీ వివాహం చేశారు. కుమారుడు ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు విషయం తెలుసుకున్న జిల్లా పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు ఎస్‌పిఎంభాస్కరరావు వీపైడి నాయుడు టీ కామునాయుడు మిగతా సిబ్బందితోపాటు మండల నాయకులు జడ్పిటిసి ఎంపీపీ సీనియర్ ఇరు పార్టీ నాయకులు హాజరయ్యారు.

శాసన మండల చైర్మన్ దళితుడు అని అవమానిస్తున్నారు

విశాలాంధ్ర - చీపురుపల్లి : శాసన మండలి చైర్మన్‌గా వున్న వ్యక్తి దళిత వర్గానికి చెందిన వాడు అనే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే అవమానిస్తున్నారు. అని చీపురుపల్లి నియోజకవర్గం దళిత సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు, శనివారం, స్థానిక వైస్సార్ పార్టీ కార్యాలయం దళిత సామజిక వర్గానికి చెందిన నాయకులు విలేకరులతో మాట్లాడారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేష్ రాజుని శాసన మండలి ఆవరణలో జరుగుచున్న పలు కొత్త భవనాలు ప్రారంబొత్సవ కార్యక్రమాలకు శాసనమండలి చైర్మన్‌కి కనీసం ఆహ్వానం పంపించలేదు సరికదా శిలాఫలకంమీద చైర్మన్ పేరుకూడా వెయ్యలేదు అని వారు విచారం వ్యక్తం చేశారు. శాసన మండలి చైర్మన్ పేరు లేకపోవడం చాలా దూర్మార్గమైన చర్య అని దీన్ని ప్రజాస్వామ్య వాదులు అందరూ తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, దీనుపల్లి చిన్నరాము, రామగురువులు, పాల్గొని కూటమి ప్రభుత్వ చర్యలను తప్పు బట్టారు. గతంలో కూడా తిరుపతి లో మహిళా శాసనసభ్యులు కు సదస్సు జరిగింది అని దానికి కూడా చైర్మన్ మోసెస్ రాజుని పిలవకుండా అవమానించారు అని అన్నారు, గతంలోలుగా ఎవరు అయినా పుట్టాలి అనుకుంటారా అని చంద్రబాబు మాట్లాడారు వారు గుర్తు చేశారు. మొదటి నుంచి దళితులు అంటే చంద్రబాబు నాయుడుకి చిన్నచూపు ఉందన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా శాసనమండలి చైర్మెన్ కొయ్య మోషేష్ రాజుని అవమానించిన అధికారులను సస్పెండ్ చెయ్యాలని వడ్ డిమాండ్ చేశారు. రాజ్యాంగం మీద గౌరవం లేని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో, పెదనడిపల్లి సర్పంచ్ పాలరాజు, ఎంపీటీసీ ఆదినారాయణ, రామగురువులు, భవిరి రవిశంకర్, కిషోర్, రమణ, అప్పన్న, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మను కలిసి ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : అమరావతిలో ఏపీ రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మరియు వాడాడ గ్రామాలలో ఉన్న వీణల తయారీ కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించాలని కోరారు.

హివాగా లగ్జరీ బ్యూటీ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలో హివాగా అతి పెద్ద లగ్జరీ బ్యూటీ క్లినిక్ ప్రారంభమైంది. స్కిన్,హెయిర్, బ్యూటీ సర్వీస్‌లు ఒకే చోట అందరికీ అందుబాటులోకి తెచ్చింది హివాగ. వినాయక నగర్ రింగ్ రోడ్‌లో హివాగ బ్యూటీ క్లినిక్ ఐదవ బ్రాంచ్‌ను మాజీ డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీర భద్ర స్వామి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హివాగ ఎం.డి హరిత మాట్లాడుతూ అన్ని రకాల బ్యూటీ సర్వీసెస్ హై క్వాలిటీతో ఎఫ్ఫోర్డబుల్ ప్రైజ్‌లో హైజనిక్‌గా అందిస్తున్నామన్నారు. హివాగ మెన్ అండ్ విమేన్ సర్వీస్‌తోపాటు కిడ్స్ బ్యూటీ జోన్ కూడా ఎక్స్‌క్లూజివ్‌గా లాంచ్ చేసిందని చెప్పారు. కిడ్స్ ప్లే జోన్ కూడా ఏర్పాటు చేసి ఫ్యామిలీ సర్వీస్ హివాగ అందిస్తుందని చెప్పారు. అంతేకాకుండా లైఫ్ టైం గ్యారెంటీ రిజల్ట్స్ తో అన్‌వాంటెడ్ హెయిర్ రెమూవల్ సర్వీస్ హివాగలో అందిస్తున్నామన్నారు. హివాగ

అందంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర -విజయనగరం: అన్న క్యాంటీన్లను మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రజా మన్ననలను పొందే విధంగా కృషి చేయాలని సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. శనివారం ఆయన చాంబర్ లో ఇంజనీరింగ్ ఏఈలు, అన్న క్యాంటీన్ల నిర్వాహకులు, ఆయా ప్రాంతాల సచివాలయ కార్యదర్శులతో మాట్లాడారు. అన్న క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అయితే వాటిని మరింత సమర్థవంతంగా నిర్వహించే బాధ్యత సిబ్బంది దేనని అన్నారు. నిర్ణీత సమయాన్ని కల్లా అన్న క్యాంటీన్లను తెరవాలన్నారు. అలాగే పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ క్యాంటీన్ల పరిసర ప్రాంతాలను నిరంతరం శుభ్రపరచాలని చెప్పారు. వేడివేడి పదార్థాలను రుచికరంగా అందించాలన్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సమావేశంలో పార్వతి, సుధాకర్, సూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పన్నులు చెల్లించాలి

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఆస్తి పన్ను బకాయిదారులకు 2025-26 మొదటి అర్ధ సంవత్సరము అనగా 30.9. 2025 తేదీతో గడువు ముగుస్తున్నందున ఆస్తి పన్ను పై ప్రస్తుత అర్ధ సంవత్సరమునకు గాను ఆస్తిపన్ను బకాయిదారులకు అధనంగా వడ్డీ పడుతున్నందున, మీ యొక్క ఆస్తిపన్ను, కులాయి చార్జీలు 30.9.2025 తేదీలోగా చెల్లించగలరని కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. పై ఆస్తి పన్నులు, కులాయి చార్జీలు, ఖాళీ స్థలముల పన్నుల చెల్లింపు నిమిత్తం విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఈనెల 28, 29 తేదీలలో గల సెలవు దినములలో కూడా కార్యాలయంలో పన్ను వసూళ్లకు కౌంటర్లు అందుబాటులో ఉండునని కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పారాదిలో సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జాగాన మాట్లాడుతూ బ్రెస్ట్ కెన్సర్ ప్రారంభ దశలో గుర్తిచటం, సెల్ఫ్ చెకింగ్ చేసుకునే విధానం, అనుమానం ఉంటే సంబంధించిన ఆరోగ్య కేంద్ర వైద్యులకు తెలియపరచాలని అవగాహన కల్పించారు. గర్భిణీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానేశ్వరి, ధనుజయ్, మాజీ సర్పంచ్ అల్లాడ భాస్కర్‌రావు, మెడికల్ ఆఫీసర్ భారద్వాజ్, సెక్టార్ సూపర్వైజర్ ఎం.సుబ్బలక్ష్మి, హెల్త్ స్టాఫ్ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధిపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: డాక్టర్ కే.గాయత్రి

విశాలాంధ్ర - వేపాడ: రేబిస్ వ్యాధి అనేది రేబిస్ వ్యాధి సోకిన జంతువుల కాటు, గీరడం ద్వారా వ్యాపించే ప్రాణాంతకమైన వైరస్ వ్యాధి అని, ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని పశు వైద్యాధికారిణి డాక్టర్ కే.గాయత్రి అన్నారు. శనివారం వరల్డ్ రేబిస్ డేను పురస్కరించుకొని ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. రేబిస్ వైరస్ సోకిన జంతువుల లాలాజలంలో ఉంటుందని, ఈ వైరస్ జంతువు కరవడం లేదా గీకడం ద్వారా మానవులకు, ఇతర జంతువులకు వ్యాపిస్తుందన్నారు. అరుదైన సందర్భాల్లో సోకిన లాలాజలం తెరిచిన గాయం లేదా కళ్ల వంటి శ్లేష్మ పొరల్లోకి వెళ్లడం ద్వారా కూడా సంక్రమించవచ్చునని అన్నారు. ప్రారంభంలో ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తాయని, తర్వాత నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుందన్నారు. అలాగే జ్వరం, అనారోగ్యంగా అనిపించడం, కాటు లేదా గీరిన చోటతిమ్మిరి, జలదరించడం ఆందోళన, గందరగోళం, మతిమరుపు తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. రేబిస్ వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలలో నివసిస్తుంటే, కుక్కలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఎవరికైనా రేబిస్ సోకిన జంతువు కాటు వేస్తే లేదా గీరితే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని అన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో దత్తి రామారావు సత్తా

విశాలాంధ్ర - వంగర: మండలం మగ్గూరు గ్రామానికి చెందిన దత్తి రామారావు కృషి పట్టుదలతోచదివి కష్టపడి చదివి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. డీఎస్సీ 2025 ఫలితాల్లో సత్తా చాటాడు. అనుకున్నది సాధించాలన్న పట్టుదలతో ఎంతో కష్టపడి ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడరు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ తెలుగు, పిజిటి తెలుగు, టీజిటి తెలుగులో ఎంపిక కాగా, ఇందులో రామారావు స్కూల్ అసిస్టెంట్ తెలుగు పోస్ట్‌ను ఎంచుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తి చేశారు. టిపిటి తెలుగు పండిట్ ట్రైనింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ చేస్తున్నారు. ఈ ఉద్యోగం సాధించినందుకు చాలా ఆనందంగా ఉందని రామారావు తల్లి అప్పన్న, తండ్రి అప్పల నాయుడు, తాతయ్య నారాయణలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అమరావతిలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీమంత్రి కిమిడి కళా వెంకటరావు, పోస్టింగ్ ఆర్డర్ అందించిన ఎం ఎల్ సి కావలి గ్రీష్మ సమక్షంలో పోస్టింగ్ ఆర్డర్ అందుకున్నారు.

జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర - గుర్ల: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవ పక్షోత్సవాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ గుర్ల మండల అధ్యక్షుడు కనకరాజు ఆధ్వర్యంలో గుర్ల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకమంలో గుర్ల మండలాధ్యక్షుడు కనకరాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేసిన సేవలను యువతకు తెలియజేసారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ రావు, మండల కార్యదర్శి ఆకుల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట అప్పారావు, చీపురుపల్లి మాజీ ఎస్సి మోర్చా మండలాధ్యక్షుడు ప్రదీప్ పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు లాభం

విశాలాంధ్ర - విజయనగరం: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీలో మార్పుల వల్ల వివిధ వర్గాల ప్రజలకు లాభం చేకూరుతుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. శనివారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రిసోర్స్ పర్సన్స్, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరిట ఈనెల 25 నుంచి అక్టోబర్ 19 వరకు నెల రోజులపాటు వివిధ అవగాహన

కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా జీఎస్టీ తగ్గడం ద్వారా కలిగే లాభాలు గూర్చి అట్టడుగు స్థాయి ప్రజల వరకు చేరాలని, తద్వారా వారి కొనుగోలు శక్తిని పెంచాలని సూచించారు. గతంలో 28శాతం, 18శాతం, 12శాతం ఉన్న జీఎస్టీ రేట్లు ఇప్పుడు 5శాతం లేదా 0శాతం కి తగ్గిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సుమారు 923 వస్తువులపై ఐదు శాతం లేదా జీరో శాతం జీఎస్టీ మాత్రమే ఉందని తెలిపారు. నెల రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను యాప్‌లో అప్లోడ్ చేయడం ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

చినభంటుపల్లిలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలం చినభంటుపల్లి గ్రామంలో శ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రులు కార్యక్రమంలో భాగంగా శనివారం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు మూడు వేలమంది భక్తులు హాజరు అయ్యి శ్రీ దుర్గాదేవి ప్రసాదాన్ని స్వీకరించారు.అన్నదాన కార్యక్రమంనకు చినభంటుపల్లి చుట్టు ప్రక్క గ్రామాలు పతివాడపేట, వాసుదేవపురం, లంకిపేట, గ్రామాలు నుండి అధికంగా ప్రజలు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం ఉదయం 11 గంటలు నుండి 3 గంటలు వరకు జరిగింది. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు, యువత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాయపూర్ స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో గరివిడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గరివిడి: చత్తీస్గడ్ రాష్ట్రం రాజధాని రాయపూర్‌లోని గోదావరి స్టీల్ ప్లాంట్‌లో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న ఘోర ప్రమాదం గరివిడి పట్టణంలో

విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో గరివిడి పట్టణానికి చెందిన కే.ప్రసన్నకుమార్ (45) దుర్మరణం చెందారు. ఒక క్షణంలోనే కుటుంబం తలపై కత్రపాటువలె మోసిన ఈ శోచనీయ ఘటనతో భార్యా, ఇద్దరు పిల్లలు బిక్కుబిక్కుమంటూ శ్లోకాసముద్రంలో మునిగిపోయారు. ఆప్యాయతతో నిండిన తండ్రిని కోల్పోయిన చిన్నారుల పరిస్థితి హృదయన్నీ కలిచి వేస్తుంది. ప్రమాద వార్త తెలిసిన క్షణమే స్వగ్రామమైన గరివిడి పట్నంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధుమిత్రులు, స్నేహితులు కన్నీటి పర్యంతమై సంతాపం వ్యక్తం చేశారు. ఒక కుటుంబాన్ని చీకటిలోకి నెట్టిన ఈ దుర్ఘటన పట్ల అందరూ గాఢ సంతాపం తెలియజేస్తున్నారు.

అమృత భారత్ ట్రైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: విజయనగరం రైల్వే స్టేషన్ లో అమృత్ భారత్ ట్రైన్ ప్రారంభించిన పార్వతిపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర. జి ఎస్ టి బచత్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం భారత ప్రధానమంత్రి అమృతభారత్ ట్రైన్‌ను వర్చువల్ లో బరంపురం నుంచి సూరత్ కు ప్రత్యేక ట్రైన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఒడిశా ప్రజలకు 1700కోట్ల రూపాయలకు పైగా విలువైన రైలు ప్రాజెక్టులుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బ్రహ్మపూర్ నుంచి సూరత్ (ఉద్న)మధ్య అమృత్ భారత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైల్ ప్రారంభించనున్న ప్రధానమంత్రి, ఈ కార్యక్రమం విజయనగరం రైల్వే స్టేషన్ కు విచ్చేస్తున్న అమృతభారత్ సందర్భంగా విద్యార్థులకు వకృత్వం, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు పార్వతిపురం ఎమ్మెల్యే బోనుల విజయచంద్ర , బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ ఏడిఆర్ఎం మనోజ్ కుమార్ సాహు, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సాయి రాజు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా బరంపురం నుంచి వచ్చిన అమృతభారత్ ట్రైన్ ను వీక్షించి ఇక్కడి నుంచి సూరత్ బయలుదేరిన ట్రైన్ కు జండా ఊపి ఎమ్మెల్యే విజయ్ చంద్ర, రాజేష్ వర్మ. ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశం రైల్వేశాఖలో ఆత్మ నిర్భయ ద్వారా సొంత టెక్నాలజీ తో 76 వందే భారత్ ,12 అమృత భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందన్నారు అందులో ఈరోజు ట్రైన్లను విజయనగరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. రైల్వే వ్యవస్థ అభివృద్ధికి మూల కారణం సిబ్బంది అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైల్వే వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి పావని, విజయనగరం రైల్వే స్టేషన్ మాస్టర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

విశాలాంధ్ర - భోగాపురం: మండలంలోని రేషన్ షాప్ డీలర్లు అందరూ రేషన్ పంపిణీలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తహసీల్దార్ రవణమ్మ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రేషన్ డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి లబ్ధిదారుకు సరుకులు పారదర్శకంగా పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ సరఫరా విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా అక్రమాలు చోటు చేసుకోకుండా డీలర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని తక్షణమే పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ప్రతి అర్హులైన కుటుంబానికి కార్డులు అందేలా చూసుకోవాలని, కార్డుల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని తహసీల్దార్ స్పష్టం చేశారు. లబ్ధిదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి డీలర్లు ముందుకు రావాలని, ఎవరూ ఇబ్బంది పడకుండా సకాలంలో రేషన్ సరుకులు అందించే దిశగా కృషి చేయాలన్నారు. అధికారుల పర్యవేక్షణలో ప్రతి నెలా రేషన్ సరఫరా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎటువంటి లోపాలు ఉంటే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తహసీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్డిటి మురళి రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

నిందితులు కఠినంగా శిక్షించబడే విధంగా చర్యలు చేపట్టాలి

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



విశాలాంధ్ర - విజయనగరం టౌన్: వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు మోనటరింగు అధికారులు, హెచ్సీలు, కానిస్టేబుళ్ళతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జూమ్ మీటింగు నిర్వహించి, వారు నిర్వహించాల్సిన విధులు, న్యాయస్థానాల్లో వ్యవహరించాల్సిన తీరు గురించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసుల్లో నిందితులు న్యాయ స్థానాల్లో శిక్షింపబడే విధంగా చేయడంలో కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు మోనటరింగు స్టాఫ్ పాత్ర క్రియాశీలకమన్నారు. న్యాయస్థానాలు, పోలీసు స్టేషన్ల మధ్య కోర్టు కానిస్టేబుళ్ళు, సి.ఎం.ఎస్. అధికారులువారధిగా పని చేయాలన్నారు. కేసుల విచారణ సమయంలో నిందితులపై నేరారోపణలు రుజువు చేసేందుకు సాక్షులు సకాలంలో హాజరయ్యేందుకు సమన్లును సకాలంలో అమలు చేయాలని, కోర్టులు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసి, నిందితులు కోర్టు వాయిదాలకు రెగ్యులర్గా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. కేసుల విచారణ మరింత వేగవంతంగా జరిపించేందుకు ఈ-సమన్స్ అమలు చేయాలన్నారు. కోర్టు విచారణ జరిగే సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బాధితులకు అండగా నిలవాలని, న్యాయస్థానంలో వారు సాక్ష్యం చెప్పే విధంగా బ్రీఫింగు చేయాలన్నారు. గ్రేవ్ కేసుల్లో ప్రాసిక్యూషను షెడ్యూలు విడుదలైన వెంటనే నిందితులు శిక్షింపబడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, సాక్ష్యం చెప్పాల్సిన సాక్షులు, దర్యాప్తు అధికారులకు ముందస్తుగా సమాచారం అందించి, వారు విచారణకు హాజరై, సాక్ష్యం చెప్పే విధంగా చూడాలన్నారు. ఈ జూమ్ మీటింగులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, పలువురు సిఐలు, ఎస్ఐలు, లైజనింగు అధికారులు, కోర్టు మోనటరింగు స్టాఫ్, కోర్టు విధులు నిర్వహించే హెచ్.సి.లు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

యం.ఎస్.యం.ఇ పార్క్‌లపై గ్రామ సభ నిర్వహించాలి



విశాలాంధ్ర - శృంగవరపుకోట: మూలబొడ్డవర గ్రామ పంచాయతీకి చెందిన జిందాల్ భూ నిర్వాసితులు గ్రామ సభ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శనివారం పంచాయితీ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించారు. తాము తమ పంచాయతీ, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ప్రజాభిప్రేయ సేకరణ జరగకుండా, గ్రామ సభ తీర్మానాలు లేకుండా, 2023లో ఇచ్చిన జి.ఓ యం.యస్.14 ద్వారా ఏర్పాటు చేయబోతున్న యం.ఎస్.యం.ఇ పార్క్‌లకు వ్యతిరేకంగా గ్రామ సభ నిర్వహించామని సర్పంచ్‌కి, కార్యదర్శికి సుమారు 600 మంది సంతకాలు చేసి దరఖాస్తు సమర్పించామని తెలిపారు. యం.ఎస్.యం.ఇ పార్క్ గ్రామ ప్రజల ఆరోగ్యం, కాలుష్యం పశు పక్షాదులను, నీటివనరులను ప్రభావితం చేస్తుందన్నారు. సమస్యలను చర్చించటానికి గ్రామసభ ఏర్పాటు చేయమని దరఖాస్తు ఇచ్చినా సర్పంచ్ కావాలనే గ్రామ సభను నిర్వహించలేదని ఆరోపించారు. 600 మంది సంతకాలతో దరఖాస్తు సమర్పించినా గ్రామ సభ ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రజల కోరుకునే విధంగా గ్రామ సభ ఏర్పాటు చేయకపోతే అసలు సర్పంచ్‌లు ఎందుకు ఈ వ్యవస్థలు ఎందుకు అని మండిపడ్డారు. గ్రామసభ ఏర్పాటు చేస్తే అవకతవకలు బయటపడతాయి అని భయం తో చేయడం లేదని ఆరోపించారు. ప్రజల కోరిక మేరకు సర్పంచ్‌లు భాద్యత పడి సభలు ఏర్పాటు చేయకపోవడం చాలా దురదృష్టం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994 లో సెక్షన్ 32 ప్రకారం, ప్రజారోగ్యం మరియు ప్రజల శ్రేయస్సుకు జరిగే హాని దృష్ట్యా సర్పంచ్ గ్రామ సభ నిర్వహించని సందర్భంలో ఎగ్జిక్యూటివ్ అథారిటీ అయిన పంచాయతీ కార్యదర్శికు గ్రామ సభ నిర్వహించే అధికారం మాత్రమే కాకుండా బాధ్యత కూడా ఉంది అంటూ తక్షణమే గ్రామ సభ ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేసారు. గ్రామ సభ ఏర్పాటు చేయని పక్షం లో కార్యదర్శి మీద ఫిర్యాదు చేస్తాం అని అన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి కోన సత్యం నిరంతర సేవలు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని దబ్బరాజుపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కోన సత్యం సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారు. గత నాలుగేళ్లుగా గ్రామ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం తన సొంత నిధులతో కృషి చేస్తూ, ఆ ప్రదేశానికి కొత్త అందాన్ని తీసుకువచ్చారు. ప్రతి ఏడాది శ్మశాన వాటికకు వెళ్లే మార్గం తుప్పలు, పొదలతో నిండిపోతుంటే, కోన సత్యం వ్యక్తిగతంగా ముందడుగు వేసి రహదారిని శుభ్రపరచేందుకు నడుం బిగిస్తున్నారు. కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తానే స్వయంగా జంగిల్ క్లియరెన్స్ పనిలో పాలుపంచుకుంటూ గ్రామస్తులకు ప్రేరణగా నిలుస్తున్నారు. శ్మశాన ప్రాంగణంలో కలుపుమొక్కలు, పొదలు తొలగించి చక్కగా శుభ్రపరచడంతో, అంత్యక్రియల కార్యక్రమాలకు వచ్చే ప్రజలు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండేలా చూస్తున్నారు. మనిషి చివరి మజిలీకి వచ్చే వారెవరూ అసహ్యించుకోకుండా ఉండాలి అనే సంకల్పంతో కోన సత్యం ఈ సేవను కొనసాగిస్తున్నారు. ప్రాణం ఉన్నంత వరకు అందరికీ గౌరవం ఉండాలనే భావంతో మౌనంగా చేస్తున్న ఈ సేవకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందిస్తున్నారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం పల్లె అందం మాత్రమే కాదని, చివరి యాత్రకు గౌరవం కల్పించడమే నిజమైన సేవ అని కోన సత్యం తన కృషితో రుజువు చేస్తున్నారు.



సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో ఫ్రెషర్ డే నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సీనియర్స్, అతిథులు పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నత స్థాయి విద్యను అతి తక్కువ ఫీజులతో అందించేందుకు ప్రారంభించామని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా అనేకమైన ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది కొత్త విద్యార్థులను స్వాగతించడం మాత్రమే కాదని, వారిలో సృజనాత్మకత, క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలను ప్రోత్సహించే ఒక ముఖ్యమైన వేదిక అన్నారు. కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి డిగ్రీతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్, పూర్వ ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఈ కాలేజీలో ప్రతి విద్యార్థి తన ప్రతిభను చాటుకోవడానికి అవకాశాలు ఉన్నందున, అవి అందించుకుని, వ్యక్తిత్వాన్ని, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరప నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శనివారం అమరా వతిలో వినతి పత్రాన్ని అందజేశారు. వినతిని చదివిన చంద్రబాబు నియోజకవర్గంకి సంబంధించిన పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారని త్వరలోనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని తెలిపారని ఎమ్మెల్యే లలిత కుమారి తెలిపారు.

విద్యార్థులకు 10రోజుల ఇంటర్న్‌షిప్

విశాలాంధ్ర -బాడంగి: బాడంగి జడ్పీ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 1వరకు 10 రోజులపాటు ఒకేషనల్ విద్యలో మెలకువలు తెలుసుకొనేందుకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కె వెంకటరమణ రిటైల్, సూపర్ మార్కెట్స్, సేల్స్, కస్టమర్ రిలేషన్ రంగంలో మెళకులను తెలియజేశారు. అదేవిధంగా గొంగాడ దినేష్ ఎలక్ట్రానిక్స్ టివి, ఫ్యాన్స్, మిక్సీ, ఫ్రిజ్, ఎసి వంటి రిపేర్స్ ఎస్ హసీనా ఐటి విభాగంలో మెలుకులను తెలియజేశారు. డిజిటల్,పౌరసేవలు,సచివాలయం ఆన్లైన్ అప్లికేషన్స్ రంగలో మెలుకువలు నేర్చుకోవటానికి రామభద్రపురం, బాడంగి చుట్టుప్రక్కల ఉన్న సూపర్ మార్కెట్స్,షాప్స్, కార్యాలయాలకు విద్యార్థులు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ శిక్షకులు వెంకటరమణ, దినేష్, హసీనా షాప్స్, మార్కెట్స్, యజమానులు జి శ్రీనివాసరావు, ఇ సునీత, వై బాలరాం,రామినాయుడు,విద్యార్థులు పాల్గొన్నారు.

అన్న సమారాధనలో మన సిరమ్మ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగర పాలక సంస్థ పరిధిలోని అశోక్ నగర్‌లో పైడితల్లి అమ్మవారు గుడిఎదురుగా జరుగుతున్న దుర్గాశరన్నవరాత్రి

ఉత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. దుర్గా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో అక్కడికి చేరుకున్న సిరమ్మను ఉత్సవ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి, కండువాతో ఆమెను సత్కరించారు. అనంతరం ఆమె అక్కడకు వచ్చిన భక్తులకు స్వయంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పుష్కర శర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, దుర్గాదేవి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుండి జిందాల్ నిర్వాసితుల నిరాహార దీక్ష

విశాలాంధ్ర - శృంగవరపు కోట: ఆదివారం నుండి నిరాహార దీక్షలు చేపడుతామని జిందాల్ నిర్వాసితులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ తమని మోసం చేసినా అధికారులు తమకు అండగా నిలబడతారని ఆశించామని, తమకి న్యాయం చేయాల్సిన భాద్యత కలెక్టర్‌పై ఉంది అంటూ, పలు మార్లు ధరఖాస్తులు సమర్పించినా స్పందిచకపోవడం దురదృష్టం అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా తమ హక్కుల కొరకు, న్యాయం కొరకు నెలల తరబడి నిరసన చేస్తున్నా అధికారుల నుండి స్పందన రాకపోవడం బాధాకరం అని అన్నారు. రైతులకి అండగా నిలబడాల్సిన వారు బడా సంస్థల తరపున నిలబడటం ప్రజాస్వామ్య దేశం యొక్క లక్షణం కాదని అన్నారు. తమ భూములు తమకే సొంతం జిందాల్‌కి ఇవ్వము అంటూ గట్టిగా నినాదాలు చేసారు.



నారాయణ పబ్లిక్ స్కూల్లో దసరా వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల నారాయణ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ గడిసిన 30 సం క్రితం ఉపాధ్యాయులు. విద్యార్థులు అందరూ కలిసి తల్లిదండ్రులవద్దకు వెళ్లి దసరా పాటలు పాడుతూ కానుకలు అడిగే వారని. ఆకానుకలతో విద్యార్థు లందరికీ "పప్పు బెల్లం"లు కొని ఉపాధ్యాయులు పంచి పెట్టేవారన్నారు. ఫలితంగా విద్యార్థులు పోషకాహారలోపం లేకుండా ఆరోగ్యంగా జీవిస్తూ మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే అలనాటి దసరా ఉత్సవాన్ని నేటి విద్యార్థులకు తెలియపరిచేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలలో అన్ని రకాల పండగలకు వాటి విశిష్టతలు తెలిసే విధంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.